**ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!**

# మూడు గంటలైతే.. బతుకుడెట్లా..

- కరెంట్‌పై కాంగ్రెస్ పిచ్చి కూతలకు ఆగ్రహం
- 10 హెచ్‌పీ మోటర్లతో తడిసి మోపడే..
- పెద్ద మోటర్లతో ఆర్థిక కష్టాలే అంటూ ఆందోళన
- ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతామంటున్న రైతులు



## 10హెచ్‌పీ మోటరుతో ఏ రైతూ వ్యవసాయం చేయడు

నేను గత 15ఏండ్లుగా మోటార్ మెకానిక్ వృత్తిలో పనిచేస్తున్న. మదనాపురం, కొత్తకోట మండలాల్లో చాలా ఊర్లలో రైతుల పొలాల దగ్గరికి వెళ్తుంట. నేను ఎక్కడా కూడా 10 హెచ్‌పీ మోటార్లు చూడలే వాటిని రిపేర్ చేయలే. ఏ రైతు అయినా 3 లేదా 5 హెచ్‌పీ మోటార్లనే వాడుతారు. 10 హెచ్‌పీ మోటారు వాడితే ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడి తరుచుగా మోటార్లు కాలిపోతాయి. బావుల్లో త్వరగా నీరు ఇంకిపోతుంది. మాకు గిరాకీ బాగా వస్తుంది కానీ రైతు ఆగమైపోత డు. నేను రై తు బిడ్డనే మోటారు మెకానిక్‌తోపాటు వ్యవ సా యం చేస్తుంటాను. రైతుల బాధలు నాకు తెలుసు. రెవంత్‌రెడ్డి మాటలు వింటుంటే వి డ్డూరంగా అనిపించింది. ఇలాంటి వారి మాట లు వింటే రైతు పీకల్లోతు కష్టాలు చవి చూ డాల్సి వస్తుంది. మనం చెప్పే మాటల్లో న్యా యం ఉం డాలి. ఆమధ్య నేను రేవంత్ రెడ్డిది ఒక వీడియో చూసాను. ఆయన గతంలో టీడీపీ లో ఉన్నప్పుడు అసెంబ్లీలో మాట్లాడు తూ మా నాన్న చనిపోతే ఊరికి వెళ్లి దహన సంస్కారాలు చేసిన తర్వాత పొలం దగ్గర స్నానం చేద్దామంటే కరెంట్ లేదు. బావి లో నీళ్లు లేక నెత్తిపై నీళ్లు చల్లుకొని ఇంటికి వచ్చానని మరి ఈరోజు కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు కాగానే అంతా మారిపోయిందా. రేవంత్‌రెడ్డి మాటలు, కాంగ్రెస్ నాయకుల మాటలు విని ఓటేసి గెలిపిస్తే రాష్ట్రం కారు చీకట్లలోకి వెళ్తుంది. ప్రజల బతుకులు అగ మ్యగోచరంగా తయారవుతాయి. ఇది మాత్రం వాస్తవం..

**- కురుమయ్య ,మోటార్ మెకానిక్, మదనాపురం, వనపర్తి జిల్లా**

## మూడు గంటల కరెంట్‌తో ఎకరా కూడా పారదు



కాంగ్రెస్ పార్టీ రైతులకు మూడు గంటలు మాత్రమే కరెంట్ సరిపో తుందని చెప్పడం చూస్తే న వ్వొస్తుంది. ఆ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి రైతు అంటే ఎంత చులకన భావమో అని అర్థమవు తుంది. మూడు గంటల కరెంట్‌తో సన్న కారు రైతులు కూడా ఇబ్బందులు పడతారు. మూడెకరాల రైతుకు కూడా మూడు గంటల కరెంట్‌తో గోస పడాల్సిందే. 24 గంటల కరెంట్ ఉంటేనే రైతుకు స్వేచ్ఛ ఉంటుంది. తాను ఇష్టమొచ్చిన సమ యంలో వెళ్లి నీరు పార బెట్టు కొనే వీలుంటుంది. లేకుంటే ఆ మూడు గంటల కరెంట్ కోసం 24 గంటల పాటు ఎదురు చూడాల్సి ఉంటుంది. ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతదో అర్థం కాక.. వ్యవసాయం మళ్లీ పాత కాలానికి పోతది. అసలు మూడు గంటల కరెంట్ మాటే రైతు చెవిన పడకూడదు. ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ చీకటి రాజ్యం ఏలాలని చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసేందుకే ఇటువంటి కుట్రలకు తెర దీస్తున్నదని నా అనుమానం.

**-సర్వారెడ్డి, రైతు, పెబ్బేరు**

## పదాస్పర్ల మోటర్లతో పంట పండించడం కష్టమే..



కాంగ్రెస్ పార్టీ నాయకులకు వ్యవసాయం మీద అవగాహన లేక మాటాడుతున్నారు. పదాస్పర్ల మోటర్లు రైతులు వాడడం రైతుల కు నష్టమే తప్పా లాభాలు లేవు. పదాస్పర్ల మోటర్లు వాడితే కరెంట్ ఎక్కువ కాలుతుంది. మోటర్లు కాలిపోవడంతో పాటు బోరు బావుల్లోని నీరంతా త్వరగా ఇంకిపోతుంది. ప్రతి రైతు 5 హెచ్‌పీ వరకు మాత్రమే మోట ర్లు వాడుతాడు. అంతకంటే ఎక్కువ వాడితే పంట నష్టంతో పాటు రైతుకు కన్నీరే మిగులుతుంది. సీఎం కేసీఆర్ రైతుకు భరోసాని చ్చే మంచి కార్యక్రమాలు చేస్తున్నాడు. అందులో రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలు అమలు చేస్తూ రైతులకు మేలు చేస్తున్నాడు. అంతేకాక వ్యవసాయానికి కావాల్సిన సాగునీరు, 24 గంటల ఉచిత కరెంట్‌ను ఇస్తున్నాడు. 24 గంటల కరెంట్‌తో ఎప్పుడైనా పొలానికి వెళ్లి పంటకు నీరు పారబెట్టుకొని వస్తున్నాం. కాంగ్రెస్ చెప్పినట్లు 3గంటల కరెంట్ చాలంటే తిరిగి పాత కాలంలోకి వెళ్లినట్టే. కరెంట్ కోసం రాత్రిళ్లు వేచి చూడాల్సిందే. 24 గంటల కరెంట్ ఇచ్చి వ్యవసాయాన్ని ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి మళ్లీ గెలిపించుకుంటాం.

**-శ్రీను రైతు, పెద్దదగడ**

## మూడు గంటల కరెంట్‌తో వ్యవసాయం ఎట్లా చేసేది



గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కరెంట్ బాధలు చాలా ఉండేవి. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెల్వదు. పంటలకు నీళ్లు పెట్టేందుకు పొలం కాడ జాగారం చేయాల్సిన పరిస్థితి. రాత్రి పూట పాములతో ఇబ్బంది పడేవాళ్లం. కొన్ని సందర్భాల్లో చనిపోయిన వాళ్లు కూడా ఉన్నారు. అప్పటి రోజులు గుర్తు చేసుకుంటే చాలా భయమేస్తుం ది. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ సరిపోతుందిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై రైతాంగం మండిప డుతున్నది. మూడు గంటల కరెంట్ ఇస్తే పంటలు ఎండుడు ఖాయం.. 24 గంటల కరెం ట్ వృథా అని, ధరణి ఎత్తేస్తామన్న కాంగ్రెస్‌ను ఎన్నికల్లో మట్టి కరిపి స్తాం. 'కేసీఆర్ సారు సీఎం అయినం కనే రైతు బతుకు బాగుపడ్డది. కాంగ్రెసోళ్లు మళ్లీ రైతులను మోసం చేయడానికి చూస్తున్నారు. మూడు గంటల కరెంట్‌తో వ్యవసాయం ఎట్ల చేస్తారు. ఉన్న మోటర్లు తీసేసి 10హెచ్‌పీ మోటర్లు పెట్టుమన్న కాంగ్రెస్ వాళ్లకు తలకాయ ఉన్నదా. రైతులకు మంచి చేస్తామని చెప్పి ఓట్లడుగుతా రు.. కాంగ్రెసోళ్లేమో మిమ్మల్ని ముంచుతామని ఓట్లు అడుగుతున్నారు. పొలం కాడ జాగారం చేసిన రోజులు ఇంకా మరువక ముందే మళ్లీ వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ అంటున్నారు. తెలంగాణలో ఇప్పుడిప్పుడే వ్యవసాయం కుదుటపడుతుంది. కాంగ్రెసోళ్లను ఇంకా నమ్మేదే లేదు. ఓటేసేది అంతకన్నా లేదు. రైతులను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్న కేసీఆర్ సారేకే మా ఓటు.

**- నారాయణ, రైతు, వెంకటాపూర్, శ్రీరంగాపూర్ మండలం**

## కరెంట్ గోస పోయింది



కేసీఆర్ సర్కారు వచ్చినంకా కరెంట్ గోస పోయింది. ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వంలో కరెంట్ కోసం కావలి ఉండేది. కరెంట్ వీకుగా వచ్చి మోటర్లు నడువక కాలిపోయేవి. పండిన పంట పెట్టుబడికి, కాలిపోయి న మోటర్లు కట్టియ్య నీకనే సరిపోయే ది. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి రిపేరై తెచ్చి బిగించే వరకు పంట ఎండిపోయేది. సక్రమంగా కరెంట్ లేక సన్నగా పోసే నీళ్లకు పొలం పారక పోయేది. కేసీఆర్ సర్కార్ వచ్చినం క కేఎల్ఐ నీళ్లు, కరెంట్ పుష్కలంగా ఉంది. నా పొలం పక్క నుంచే కేఎల్ ఐ కాల్వ పోతుంది. కాల్వకు మోటరు వేసి పంటలకు నీళ్లు పెట్టుకుంటున్నాను. పుష్కలంగా పంటలు పండుతున్నాయి. నీళ్ల బాధ, కరెంట్ బాధ తప్పింది. ఇలాంటి సర్కారును ఎప్పుడు సూడలేదు. కేసీఆర్ సర్కారు వచ్చినంకా పంట సాగుకు పెట్టుబడి, సబ్సిడీ పై విత్తనాలు, ఎరువులు, అందజేస్తున్నది. పండిన పంటకూడ మద్ధతు ధరకు ఊరిలోనే కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడంతో మార్కెట్ ఇబ్బంది తప్పింది. రైతులను ఆదుకుంటున్న కేసీఆర్ సర్కారును మళ్ల తెచ్చుకుంటాం.

**-సింగారపు పర్వతాలు, రైతు, పొల్కెపహాడ్**

## మళ్లీ కరెంట్ కష్టాలు వద్దు



గతంలోని కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. రాత్రి పూట బావుల కాడ పండుకునేటోళ్లం, కరెంట్ ఎప్పుడు వస్తదో..ఎప్పుడు పోతదో తెల్వదు, దీంతో అక్కడే కావలి కాసేటోళ్లం. రాత్రి పూట ఇచ్చే కరెంట్‌తో గ్రామంలో చాలామంది రైతులు నీళ్లు పెట్టేందుకు పోయి కరెంట్ షాక్, పాముల కాటుకు గురై చనిపోయిన వారెందరో. తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి సీఎం కిరణ్‌కుమార్ తెలంగాణ వస్తే కరెంటు ఉండదన్నారు. కానీ తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ ఆలోచనతో 24గంటల కరెంట్ నిరంతరా యంగా సరఫరా చేపిస్తున్నాడు. సాగుకు ఉచితంగా కూడా కరెంట్ అందిస్తు న్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు ఎక్కువగా ఉండేవి. కోతలతో విసుగెత్తి ఎన్నో సార్లు అధికారులను నిర్బంధించిన దాఖాలు న్నాయి. ఆ చరిత్ర ఇప్పటికీ ప్రజలు మర్చిపోలేదు. మరి ఇప్పుడు కాంగ్రెసోళ్లు మళ్లీ అధికారం ఇవ్వాలని కోరుతున్నారు. వాళ్లు వస్తే మూడు గంటల కరెంట్ ఇస్తే పంటలు ఎలా పండించాలో వోల్టేజీ నుంచి కరెంట్ మోటర్లును ఎలా కాపా డుకోవాలి. పంటలు ఎండిపోకుండా ఎలా చూడాలి.అప్పట్లో కరెంట్ కోసం ఎదురు చూసేవాళ్లం, ఎక్కడికి పోవడానికి వచ్చేది కాదు. ఇప్పుడు 24 గంట ల కరెంట్‌తో ప్రమాదాలు కూడా తగ్గిపోయాయి. అవసరం వచ్చినప్పు డల్లా నీళ్లు పారించుకుంటున్నాం. ఎవుసం సక్కగా ఉంది. రెండు పంటలు పండి స్తూ రైతులు రాజుగా జీవిస్తున్నారు. పుట్ల కొద్ది వడ్లు పండుతున్నాయి. మళ్లీ కాంగ్రెస్ వస్తే రైతులు బావులు, బోర్ల కాడ పండుకొవాలె, ఆ కష్టం మళ్లీ మాకు వద్దు.

**-మోహన్‌రెడ్డి, రైతు. రాజపేట గ్రామం, వనపర్తి జిల్లా**